RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | ఆదివారం | 07.07.2024

సంపుటి 324 | సంచిక 1 | పేజీలు : 03 | వెల : రూ.5



## ఫికర్ పడకు చెల్లెమ్మ.. నేనున్నా

### కవితకు ధైర్యం చెప్పిన కేటీఆర్

హైదరాబాద్ ప్రభాత సూర్యుడు :ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆమె సోదరుడు కేటీఆర్ ధైర్యం చెప్పారు. తీహార్ జైలులో ఉన్న ఆమెతో కేటీఆర్, హరీశ్ రావు ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా మనో ధైర్యం కోల్పోవద్దని కవితకు సూచించారు. సుప్రీం కోర్టులో బెయిల్ పిటిషన్ వేసి బయటకు తీసుకొస్తామని అన్నట్టు సమాచారం. మరోవైపు వీరిద్దరూ ఢిల్లీలోనే ఉండి న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

# కాంగ్రెస్ టార్గెట్ @ 80 మెంబెర్స్

## మరో 9 మంది కోసం గేట్లు ఓపెన్

అన్ని సజావుగా చెరిగితే బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. మొన్నటి వరకు ఎవరిని చేర్చుకుంటే ఏం అవుతుందో అని భయపడ్డ రేవంత్, హై కమాండ్ గ్రీన్ సిగ్నల్‌తో తన దూకుడు పెంచారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బీజేపీ గాలం వేస్తోందని, అప్రమత్తంగా ఉండకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్నారట. ఈ నేపథ్యంలోనే ఆషాడ మాసం బోనాలలోపు కాంగ్రెస్ బలాన్ని 80కి పెంచుకోవాలని భావిస్తోంది.'



మిగతా 2లో

### కేసీఆర్ సొంత జిల్లాలో 4 ఎమ్మెల్యేలు రెడీ

### టచ్ లో గ్రేటర్ పరిధిలోని ముగ్గురు ఎమ్మెల్యేలు

### లైన్ లో మహబూబ్ నగర్, కరీంనగర్ నుండి ఒక్కొక్కరు

### ఆషాడ బోనాలలోపు చేర్చుకునేందుకు రంగం సిద్ధం



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణ కాంగ్రెస్ ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. 80 టార్గెట్ గా పెట్టుకుని వీలైనంత త్వరగా టార్గెట్ ఫినిష్ చేయాలని హస్తం నేతలు కసరత్తు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల ముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య కనీసం 80కి చేరాలని డిసైడ్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందగా, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్యా బలం 65 కి పెరిగింది. ఇక బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు విడతల వారీగా కాంగ్రెస్ గూటికి చేరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో కాంగ్రెస్ సంఖ్యా బలం 71 కి చేరింది. ఇక ఈ రెండు మూడు రోజుల్లోనే మరిన్ని చేరికలు ఉంటాయని హస్తం నేతలు చెబుతున్నారు. ఆషాడం మొదలవక ముందే కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నట్లు, ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో చర్చలు పూర్తయ్యాయట. రెండు మూడు రోజుల్లోనే వారు తమ గూటికి వస్తారని హస్తం నేతలు చెబుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఒకరు కాంగ్రెస్‌లో చేరేందుకు ఒకే చెప్పినట్లు సమాచారం. ఇక మాజీ సీఎం కేసీఆర్ స్వంత జిల్లా మెదక్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నారట. కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గులాబీ పార్టీలోని చాలామంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ టచ్‌లోకి రావడంతో ఏకంగా



## ముగిసిన సీఎంల భేటీ

### గంటన్నర పాటు చర్చలు

విభజన చట్టంలోని

9,10 షెడ్యూల్ లోని సంస్థల వాట...

ఆంధ్రాలో పనిచేస్తున్న తెలంగాణ కు చెందిన

### 104 మంది ఉద్యోగులు..

ఆంధ్రలో కలిపినా 7మండలాలను

మిగతా 2లో

### తిరిగి తెలంగాణాలోకి ..

పలు కీలక అంశాలను ప్రస్తావించిన ఇద్దరు సీఎంలు

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం ప్రజా భవన్ లో భేటీ అయ్యారు. ఏపీ ప్రభుత్వం మారి పాతిక రోజులైంది. చంద్రబాబు, రేవంత్ కు ఉన్న సంబంధాల దృష్ట్యా అయితే ఇన్ని రోజులు సమయం అన్నది ఎక్కువే అనుకోవాలి. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి.. ఇప్పటి ఆంధ్ర సీఎం చంద్రబాబు పార్టీ నుంచి వచ్చిన వ్యక్తే. ఆ పార్టీకి తెలంగాణలో ముఖ్యమైన ఫేస్ గా నిలబడ్డ మనిషి. మారిన రాజకీయ పరిణామాల్లో రేవంత్ కొన్నేళ్ల క్రితమే కాంగ్రెస్లోకి వెళ్లిపోయి అక్కడ ముఖ్యమంత్రి కూడా అయిపోయారు.

కారు దిగి చెయ్యికి షేక్ హ్యాండ్ ఇచ్చిన

## గద్వాల ఎమ్మెల్యే




బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికార కాంగ్రె స్ పార్టీలో చేరుతుండగా.. తాజాగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఈరోజు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గద్వాల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహా రాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి గత కొద్దిరోజుల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జరుగుతుంది. అయితే, ఆయన్ను కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య, వారి అనుచరులు ఆందోళనకు దిగారు.

మిగతా 2లో...

## అసంతృప్తితో కొండా సురేఖ




వివరాలు 2లో



## ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుంది

- సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో

హైదరాబాద్ ప్రభాత సూర్యుడు: కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావద్దని సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్లు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసినట్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా.. ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముందని

# మాయమవుతున్న చెరువులు

కాకతీయుల కాలం నుంచి నిజాం రాజులవరకు ఉన్న సుమారు

## లక్షన్నర చెరువులు మాయం

- నగరంలో సర్వసాధారణంగా మారిన చెరువుల కబ్జాలు
- రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించిన చెరువుల కబ్జాల పర్వం
- ప్రస్తుతం టిసర్కార్ అధికారిక లెక్కల ప్రకారం చెరువులు, కుంటలు కలిపి 46,531 మాత్రమే

మిగతా 2లో



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

నిత్యం హైదరాబాద్ వార్తలలో చెరువు కబ్జాలు సాధారణమైపోయాయి. ఒక్క హైదరాబాద్ నగరమే అనుకుంటే పొరపాటు తెలంగాణ వ్యాప్తంగా పలు నగరాలలో ఇదే పరిస్థితి. భౌగోళికంగా తెలంగాణ ప్రాంతం ఎత్తుగా ఉండటంతో ఇక్కడ మొదటినుంచి వర్షాల మీదే ఆధారపడి జీవించేవారు. అందుకే వర్షపు నీటిని ఒడిసిపట్టి ఇతరత్రా అవసరాలకు యోగ్యమయ్యేలా చెరువులను ముందు చూపుతో అప్పటి రాజులు, నవాబులు తవ్వించారని చరిత్ర చెబుతోంది. మరి అలాంటి చెరువులన్నీ ఏమైయ్యాయి. ఏటా సమృద్ధిగా వర్షాలు పడుతున్నా చెరువులు తగ్గిపోవడంతో నీటి నిల్వలు కూడా తగ్గిపోవడం ఆరంభం అయింది. దీని కంతటికీ కారణం చెరువుల కబ్జాలే కారణం. టీ.సర్కార్ వెబ్ సైట్ ప్రకారం కేవలం 19 వేల 314 చెరువులకు సంబంధించిన సమాచారమే ఉంది. రాష్ట్రంలో కాకతీయుల కాలం నుంచి నిజాం రాజుల వరకు ఉన్న సుమారు లక్షన్నర

# ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి..

ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఏళ్లకు ఏళ్లుగా పెండిరగ్ లో ఉన్న గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటిని అధిగమించిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనే లో చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తామన్నారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని మండిపడ్డారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోయి, నిరుద్యోగులు మరింత నష్టపోతారని సీఎం స్పష్టం చేశారు. నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ హర్షవర్ధన్‌రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవతారాయ్, బాలలక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యా సాధ్యాలపై చర్చించారు. గ్రూప్ 1 పరీక్షకు ఒక్కో పోస్టుకు 1: 50 నిష్పత్తి చొప్పున కాకుండా 1: 100 చొప్పున మెయిన్స్కు ఎంపిక చేయాలనే డిమాండ్ పై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్ 1 పరీక్ష పేపర్ల లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిరదని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న ఈ పిటిషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. పన్నెండేండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్ 1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టీజీపీఎస్సీ పకడ్బందీగా నిర్వహించిందని చెప్పారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్ లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్ కు ఎంపిక జరుగుతుందని వివరించారు. ఇప్పుడు 100 మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదముందని, అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని అధికారులు వివరించారు. నోటిఫికేషన్లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు. గ్రూప్ 1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్లో ఉన్న బయో మెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించ లేదనే ఏకైక కారణంతో రాష్ట్ర హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. 1999లో యూపీఎస్సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదాహరించారు. నోటిఫికేషన్లో పేర్కొన్న దానికంటే ఎక్కువ మందికి అవకాశమిస్తే. ముందుగా ఉన్నవాళ్లకు అన్యాయం జరిగినట్లే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల పెంపు మీద కూడా చర్చ జరిగింది. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులు పెంచటం కూడా నోటిఫికేషన్ ను ఉల్లంఘించినట్లే అవుతుందని, అప్పుడు కూడా కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గ్రూప్ 1 కు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినందున పోస్టుల సంఖ్య పెంచటం సాధ్యమైందని, గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్లకు అలాంటి వెసులుబాటు లేదని చెప్పారు. గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలు ఒకదాని వెంటే ఒకటి ఉండటంతో అభ్యర్థులు నష్టపోతున్నారని విద్యార్థి సంఘం నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జులై 17నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు ఉన్నాయని, ఆ వెంటనే 7, 8 తేదీల్లో గ్రూప్ 2 ఉండటంతో ప్రిపరేషన్ను ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పరీక్షల తేదీల విషయంలో టీజీ పీఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని సీఎం వారికి హామీ ఇచ్చారు.




## మాయమవుతున్న చెరువులు

మొదటిపేజీ తరువాయి..

చెరువులు తమ ఉనికిని కోల్పోయి, కాంక్రీట్ భవంతుల కింద మసకబారాయి. ప్రస్తుతం రాష్ట్రంలో చెరువులు కుంటలు కలిపి 46వేల 531 మాత్రమే ఉన్నాయి. 2015లో 46 వేల చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం రూ.22 వేల కోట్లు కేటాయించింది. మిషన్ కాకతీయ పథకం అమలు తీరు పక్కన పెడితే ప్రభుత్వం దగ్గర ఈ చెరువుల సమాచారం ఉండే అవకాశం ఉంది. ప్రతి చెరువుకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి అంచనా వేయడానికి ఈ పట్టిక ఉంటే ఉపయోగపడుతుంది. 2021లో మీడియాలో వచ్చిన సమాచారం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీర్`ఇన్` చీఫ్, చీఫ్ ఇంజినీర్ల ప్రాదేశిక పరిధులలో ఉన్న 43,870 చెరువులలో 21,552 చెరువులు అలుగులు పారినాయి, 13,451 చెరువులు 75 శాతం నుంచి 100 శాతం వరకు నింపడమైంది. ఈ చెరువుల సమాచారం కూడా ప్రభుత్వం దగ్గర ఉన్నట్టు మనం భావించాలి. చెరువుల సంఖ్య ఎంత అనేది గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి కచ్చితమైన లెక్కలు లేవు అనేది స్పష్టం.అన్యాక్రాంతమవుతున్న చెరువుల పరిరక్షణకు ఎట్టకేలకు జీహెచ్ఎంసీ నడుం బిగించింది. గ్రేటర్ పరిధిలోని 185 చెరువుల పరిరక్షణకు ఇప్పటికే ఈవీడీఎం జవాన్లతో పహారా ఏర్పాటు చేసిన జీహెచ్ఎంసీ చెరువుల పరిరక్షణతో పాటు ఇతర సేవలను కూడా పారదర్శకతతో అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా తొలుత 6 చెరువుల చుట్టూ ఏర్పాటు చేసిన మొత్తం 93 సీసీ కెమెరాల పహారా సరైన ఫలితాలిస్తుండటంతో మిగిలిన మొత్తం చెరువుల చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది. పైగా వచ్చేవి చెరువులతో ముడిపడిన పండుగలు. వాటిలో ప్రధానమైనవి బోనాలు, వినాయకచవితి, బతుకమ్మ పండుగలు. వీటిని దృష్టిలో పెట్టుకుని జీహెచ్ ఎంసీ చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఒక్కో చెరువు చుట్టూ ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్టీఎల్) కవరయ్యేలా ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. చెరువుల సైజును బట్టి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. అతి పెద్ద చెరువుగా చెప్పుకునే దుర్గం చెరువు చుట్టూ ఏకంగా 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా చెరువు ఎంట్రెన్స్‌తో పాటు రాకపోకలు సాగించే వారితో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న ఈవీడీఎం జవాన్ల పనితీరును కూడా ఈ సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నారు.

## అసంతృప్తితో కొండా సురేఖ

- బస్వరాజు సారయ్య చేరికతో వరంగల్‌లో రాజకీయ అలజడి
- తనకు తెలియకుండా పార్టీలో చేర్చుకోవడంతో గుర్రు మీదున్న కొండా
- కొండా సురేఖ తీరుతో అసహనంలో సీఎం రేవంత్

**వరంగల్ ప్రభాత సూర్యుడు** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో మరో వికెట్ పడింది. ఆ పార్టీ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ గూటికి చేరారు. రెండు నెలలుగా సారయ్య పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సారయ్య చేరిక తో వరంగల్ లో రాజకీయ అలజడి మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడిగా, మాజీ మంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన సారయ్య 1999 నుండి 2009 వరకు వరుసగా మూడుసార్లు గెలిచారు. 2009 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా చేశారు. 2014 ఎన్నికల్లో బీ అర్ ఎస్ అభ్యర్థి కొండా సురేఖ చేతిలో ఓడిపోయారు. అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా 2016 లో బీ అర్ ఎస్ లో చేరారు. 2018 ఎన్నికల్లో టిక్కెట్ వస్తుందనుకున్నాను. సిట్టింగ్ ఎమ్మెల్యే కొండా సురేఖ, సారయ్య ను కాదని అప్పటి మేయర్ నరేందర్ కు వరంగల్ తూర్పు టిక్కెట్ ఇచ్చారు. దీంతో సురేఖ తిరిగి కాంగ్రెస్ లోకి వెళ్ళగా. సారయ్య కు 2020 లో కేసీ ఆర్ గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సారయ్య స్వంత గూటికి చేరుకున్నారు.సారయ్య కాంగ్రెస్ లో చేరికతో రాజకీయ అలజడి మొదలైంది. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కొండా సురేఖ మంత్రిగా ఉన్నారు. ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా బీ అర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి నేతలు క్యూ కడుతున్నారు. మంత్రి సురేఖ చేరిక ల పై అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు బహిరంగంగానే మాట్లాడుతున్నారు. సొంత నియోజకవర్గ వరంగల్ తూర్పు తో పాటు కొండ సురేఖ పాత నియోజకవర్గం పరకాలలో తనకు తెలియకుండా ఎలా పార్టీలో కి చేర్చుకుంటారని గుర్రుగా ఉన్నారు. ఇదే సమయంలో సారయ్య కాంగ్రెస్ లో చేరడంతో కొండా సురేఖ అంతర్మానంలో పడింది. ఇప్పటికే సురేఖ కొత్తగా వచ్చిన నేతలను కలుపుకొని పోక పోవడం, దూరంగా పెట్టడంతో రాజకీయ దుమారం కొనసాగుతుంది. కొండా సురేఖ తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అసంతృప్తి తో ఉన్నారట. ఇదే సమయంలో బసవరాజ్ సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తూర్పు నియోజకవర్గంలో రాజకీయ అలజడి మొదలైందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి సైతం అనేకసార్లు కొండ దంపతులను మందలించినట్టు సమాచారం. సారయ్య ను సైతం కొండా సురేఖకు తెలియకుండానే పార్టీలోకి తీసుకువచ్చారనే ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర పర్యటన రోజే సారయ్య చేరిక ఖరారైంది. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సారయ్య తో మంతనాలు జరిపారు. బస్వరాజు సారయ్య వరంగల్ తూర్పు నియోజకవర్గం తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు. హంగు ఆర్భాటాలని లేని నాయకుడిగా నిత్యం ప్రజల్లో ఉండే నేతగా సారయ్య కు మంచి గుర్తింపు ఉంది.

## కారు దిగి చెయ్యికి షేక్ హ్యాండ్ ఇచ్చిన గద్వాల ఎమ్మెల్యే

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు :** కొందరు ఏకంగా సెల్ టవర్ ఎక్కి నిరసన తెలపడంతో పాటు, పెట్రోల్ పోసుకుంటా మని హెచ్చరించారు. గతంలో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని ఎలా చేర్చుకుంటారని కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రశ్నించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ కార్యకర్తలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశా రు. అయినా కార్యకర్తలు ససేమిరా అనడంతో.. సీఎం రేవంత్ రెడ్డి రంగం లోకిదిగి సరితా తిరుపతయ్యతోపాటు స్థానిక కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడినట్లు తెలిసింది. కృష్ణ మోహన్ రెడ్డి పార్టీలోకి వచ్చినా మీకు సముచిత స్థానం ఇస్తామని సరిత తిరుపతయ్యకు రేవంత్ హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రూట్ క్లియర్ కావడంతో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, దీపాదాస్ మున్షిల ఆధ్వర్యంలో గద్వాల్ ఎమ్మెల్యే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు..

## కాంగ్రెస్ టార్గెట్ @ 80 మెంబెర్స్






మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. మొన్నటి వరకు ఎవరిని చేర్చుకుంటే ఏం అవుతుందో అని భయపడ్డ రేవంత్, హై కమాండ్ గ్రీన్ సిగ్నల్‌తో తన దూకుడు పెంచారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బీజేపీ గాలం వేస్తోందని అప్రమత్తంగా ఉండకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్నారట. రాష్ట్ర పరిస్థితులను రేవంత్ మొన్న ఢిల్లీ పెద్దలకు తెలిపినట్టు సమాచారం. ఏదేమైనా అనుకున్న టార్గెట్ రీచ్ కావాలని, ఎవరు అడ్డు చెప్పినా తాము చూసుకుంటామని హై కమాండ్ చెప్పడంతో రేవంత్ తన బాధ్యతను కంప్లీట్ చేసే పనిపై పూర్తి దృష్టి పెట్టారు.లోకల్ బాడీ ఎన్నికల కోసం పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రభుత్వ సుస్థిరతను కాపాడుకోవడం కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలను ఢిల్లీ టూర్ లో రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి తెలియచేశారట. పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోసం కాంగ్రెస్ గేట్లు తెరిచామని ప్రకటించిన హస్తం నేతలు చేరికలకు కొద్ది రోజులు విరామం ప్రకటించారు. ఇక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో తమతో కలిసి వస్తామని గతంలో చెప్పిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో టచ్ లోకి వెళ్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా సాధించకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు తమ భవిష్యత్తు కోసం నిర్ణయం తీసుకునే ఆలోచనలో పడ్డట్టు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి తెచ్చేందుకు బీజేపీ సైతం ప్రయత్నాలు మొదలు పెట్టింది. దీంతో ఎమ్మెల్యేలను బీజేపీలోకి వెళ్లకుండా కట్టడి చేయడం, తమతో కలుపుకుపోవడం వెంటనే జరగాలని హస్తం నేతలు భావిస్తున్నారు.ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలపై కూడా కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ఎమ్మెల్సీలు తమకు నెక్స్ టర్మ్ రెన్యూవల్ చేస్తే చేరేందుకు రెడీగా ఉన్నట్లు సమాచారం. అయితే పార్టీ పాలసీ ప్రకారం ముందే హామీ ఇవ్వలేమని పార్టీలో చేరితే మాత్రం సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యనేతలు హామీ ఇస్తున్నారట. దీంతో రాత్రికి రాత్రే ఆరుగురు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఇంకో 9 మంది ఎమ్మెల్యేలను పార్టీలోకి ఆకర్షించి 2/3 మెజార్టీ కంప్లీట్ చేస్తే, విలీనం చేసుకునే యోచనలో కాంగ్రెస్ ఉంది. ఎమ్మెల్సీలను కూడా కాంగ్రెస్ గూటికి చేర్చుకొని పెద్దల సభను కూడా తమ ఆధీనంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రభుత్వం తీసుకొచ్చే కీలక బిల్లులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలంటే మండలిలో కూడా మెజారిటీ సాధించాలని పార్టీ నిర్ణయం తీసుకొని ఎమ్మెల్సీలతో మాట్లాడే బాధ్యతను పలువురు మంత్రులకు అప్పచెప్పినట్టు సమాచారం.



## బ్రిటన్ పార్లమెంట్‌లో 26 మంది బార్న్ ఇండియన్స్

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు :** బ్రిటన్ పార్లమెంటు ఎన్నికల్లో భారత సంతతి నేతలు సత్తా చాటారు. పార్లమెంటు దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ కామన్‌లో భారత సంతతి హవా కొనసాగింది. భారత మూలాలు ఉన్న 26 మంది అక్కడి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. తెలుగు సంతతికి చెందిన ఉదయ్ నాగరాజు, చంద్ర కన్నెగంటి మాత్రం ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన భారత సంతతి నేతల్లో ప్రధాని రిషి సునాక్ ముందున్నారు. రిచ్మండ్ అండ్ నార్తర్న్ అలర్టన్ స్థానం నుంచి విజయం సాధించారు. మాజీ హోం మంత్రులు సుయెల్లా బ్రేవర్మన్, ప్రీతి పటేల్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. భారత సంతతికి చెందిన క్లెయిర్ కౌటిన్హో కూడా విజయం సాధించారు. సౌత్‌వెస్ట్ హెర్డ్‌ఫోర్డ్ షైర్ నుంచి కన్జర్వేటివ్ నేత గగన్ మొహీంద్ర, లైసెస్టర్ ఈస్ట్ నుంచి శివానిరాజా విజయం సాధించారు. లేబర్ పార్టీకి చెందిన రాజేశ్ అగర్వాల్‌పై శివాని విజయం సాధించారు. కన్జర్వేటివ్ పార్టీకి చెందిన శైలేష్ వారా, తొలిసారి పోటీలో దిగిన అమిత్ జోగియాలు స్వల్ప ఓట?ల తేడాతో ఓడిపోయారు.భారత సంతతి విజేతల్లో ఎక్కువ మంది వామపక్ష లేబర్ పార్టీ నుంచే విజయం సాధించారు. బ్రిటన్ పార్లమెంటులో అడుగు పెట్టబోతున్నారు. వీరిలో సీమా మల్హోత్రా (వాల్సాల్ నియోజకవర్గం), వాలెరీ వాజ్ (బోక్స్ విచ్).. ఆమె సోదరి కీత్ వాజ్, లీసా నాండీ (విగాన్)లు భారీ మెజార్టీతో గెలుపొందారు. బ్రిటిష్ సిక్కు ఎంపీలు ప్రీత్ కౌర్ గిల్, తన్మంజిత్ సింగ్ దేహిలు మరోసారి విజయం సాధించారు. నావెందు మిశ్రా, రదిమా విటోమ్‌లు లేబర్ పార్టీ నుంచి భారీ మెజార్టీతో తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. ఇదిలా ఉంటే.. 12 మంది బ్రిటన్ పార్లమెంటులో తొలిసారి అడుగు పెట్టబోతున్నారు. లేబర్ పార్టీకి చెందిన జాస్ అథ్వాల్, బిలినీ శంకర్, సత్వీర్ కౌర్, హర్జోత్ ఉప్పల్, వారిందర్ జస్, గురిందర్ జోసన్, కనిష్క నారాయణ్, సోనియా కుమార్, సురీనా బ్రాకెన్‌బ్రిడ్జ్, కిరిత్ ఎంట్విజిల్, జీవన్ సంధేర్, సోజాన్ జోసెఫ్ తొలిసారిగా బ్రిటన్ పార్లమెంటులో అడుగుపెట్టనున్నారు.

## ముగిసిన సీఎంల భేటీ

చంద్రబాబు మొన్ననే తిరుగులేని విజయంతో ఆంధ్రాలో అధికారంలోకి వచ్చారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్ వెళ్తారన్న చర్చ కూడా నడిచింది. అయితే చంద్రబాబు అంటే ప్రస్తుతం తెలుగుదేశం నేత మాత్రమే కాదు. ఆయన ఎన్డీఏలో కీలక భాగస్వామి. అటు రేవంత్ ఇండియా కూటమిని లీడ్ చేస్తున్న కాంగ్రెస్ నేత. కాబట్టి వాళ్లిద్దరూ ముఖ్యమంత్రుల హోదాలను దాటుకుని సంబంధాలను నెరపడం ఇప్పుడున్న పరిస్థితుల్లో కష్టమే. కనీసం బహిరంగంగా ఆ పని చేయలేరు. ఇప్పటికే రాష్ట్రం విడిపోయి పదేళ్లు అయినా ఇంకా పరిష్కరించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఇందుకోసం ఈ దఫా చంద్రబాబు ముందుగా చొరవ తీసుకున్నారు. వారం రోజుల కిందట ఆయనే తెలంగాణ సీఎం రేవంత్కు ఓ లేఖ రాసి 6వతేదీన కలిసి మాట్లాడుకుందాం అని ప్రతిపాదించారు. రేవంత్ రెడ్డి దీనికి సమ్మతించడంతో శనివారం మీటింగ్ ఖరారు అయింది. మొత్తం 10 అంశాలపై ఈ సమావేశం జరుగుతున్నట్లు సమాచారం. భేటీకి తెలంగాణ నుంచి సీఎం తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ నుంచి ముగ్గురు మంత్రులు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్రెడ్డి, కందుల దుర్గేష్ ఈ భేటీలో పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల సీఎస్ లు , ముఖ్య కార్యదర్శులు కూడా హాజరయ్యారు. దాదాపు 60 ఏళ్లు కలిసున్న రాష్టం 2014లో విడిపోయింది. తెలంగాణ ఏర్పాటై కూడా పదేళ్లు దాటినా రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. అంతకు ముందున్న రెండు ప్రభుత్వాల్లో ఈ సమస్యల పరిష్కారానికి కొంత వరకూ ప్రయత్నాలు జరిగినా అవి ముందుకు పోలేదు. గడచిన పదేళ్ల పాటు తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 2014లో రాష్ట్రం విడిపోయాక విభజన సమస్యలు పరిష్కరించుకోవడానికి అప్పటి సీఎంలు చంద్రబాబు, కేసీఆర్ ప్రయత్నాలు చేసినా అవి ముందుకు సాగలేదు. కేసీఆర్ అమరావతి ప్రారంభోత్సవానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఆ తర్వాత అంతా బాగుంటుదనుకున్నా.. రాజకీయ కారణాలతో ఇద్దరి మధ్య బాగా దూరం పెరిగింది. ఓటుకు నోటు కేసు ఈ దూరాన్ని శాశ్వతం చేసింది . ఉమ్మడి హక్కుగా సెక్రటేరియట్లో వచ్చిన భవనాలను అప్పగించడానికి అప్పట్లో ఏపీ ఒప్పుకోలేదు. విభజన చట్టం 9,10 షెడ్యూల్లో ఉన్న ఉమ్మడి సంస్థల విషయంలో తెలంగాణ ప్రభుత్వం మెలిక పెట్టింది. ఆ తర్వాత అది విద్యుత్ సంస్థలు, నీటి వాటాల జగడాల వరకూ వెళ్లిపోయింది. ఏపీలో ప్రభుత్వం మారింది. అంతకు ఆరు నెలల ముందే తెలంగాణలో రెండోసారి సీఎం అయిన కేసీఆర్ ఏపీలో చంద్రబాబును దించడం కోసం.. జగన్ కు సహకరించడం బహిరంగ రహస్యమే. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కు వచ్చిన జగన్.. అన్ని సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. బేసిన్లు బేషజాలూ వదిలేస్తున్నామని కేసీఆర్ చెప్పారు. రాయలసీమ గొంతెండుతోంది.. గోదావరి నీళ్లు తీసుకెళ్లి దానిని తడుపుదాం అంటూ.. సంయుక్తంగా అప్పటి సీఎంలు ఓ కొత్త ప్రాజెక్టును కూడా ప్రతిపాదించారు. తెలంగాణలోని సెక్రటేరియేట్ బిల్డింగులను జగన్ తెలంగాణకు అప్పగించారు. ఆ తర్వాత ఏమైందో ఏమో కానీ ఏదీ ముందుకెళ్లలేదు. చంద్రబాబు ప్రభుత్వం అంత సీరియస్ గొడవలు లేకపోయినా ఆ తర్వాత జగన్ , కేసీఆర్ కూడా అంటీ ముట్టనట్లే ఉన్నారు. జగన్ ప్రభుత్వం ప్రతిపాదించిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుంది. కృష్ణా ట్రైబ్యునల్ విషయంలోనూ పేచీలు వచ్చాయి. అయితే ఇదంతా పైకి చేసే నాటకం అని లోలోన వాళ్లిద్దరూ ఒకటే అని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. సెంటిమెంట్ను రగిల్చి రెండు చోట్లా గెలిచేందుకు ఇద్దరు నేతలు వేసిన ఎత్తులని ఆరోపణలు వచ్చాయి. కారణం ఏదైనా.. ఆరునెలల క్రితం తెలంగాణలో నెలరోజుల కిందట ఆంధ్రాలో ప్రభుత్వాలు మారిపోయాయి. మళ్లీ ఇప్పుడు విభజన సమస్యలు తెరపైకి వచ్చాయి. తమ సమస్యల విషయంలో రెండు రాష్ట్రాలూ తమ వాదనలకే కట్టుబడి ఉండటంతో దూరం బాగా పెరిగింది. రాష్ట్ర విభజన నాటి ప్రాంతీయ ద్వేషాలు లేనప్పటికీ.. ప్రభుత్వాల పరంగా పట్టు విడిచే పరిస్థితి లేదు. అయితే చంద్రబాబు ? రేవంత్ రెడ్డి మధ్య ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా ఎప్పటినుంచో ఉన్న సమస్యలకు ఓ ముందడుగు పడుతుందా అన్న ఆశ కనిపిస్తోంది. విభజన చట్టంలోని 9,10 వ షెడ్యూల్ లోని సంస్థల వాటాల పంపకం ఇంకా తేలలేదు. ఏపీ రీఆర్గనైజేషన్ చట్టం ప్రకారం 89 ప్రభుత్వ కంపెనీలు, 9 కార్పోరేషన్లు 9 వ షెడ్యూల్లో ఉన్నాయి. ఏపీ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమి, స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ లాంటి 107 సంస్థలు 10 వ షెడ్యూల్లో ఉన్నాయి. వీటికి సంబంధించిన ఆస్తులు రెండు చోట్లా ఉన్నాయి. ఎక్కువ ఆస్తులు హైదరాబాద్ నగరంలోనే ఉండటంతో ఉమ్మడి భాగస్వామ్యం ప్రకారం వీటి వాటా తేల్చాలని ఏపీ డిమాండ్ చేసింది. వీటి పంపకం కోసం అప్పట్లో షీలాబేడి నేతృత్వంలో కమిటీ వేసినప్పటికీ.. రెండు ప్రభుత్వాలు తమ వాదనకు కట్టుబడి ఉండటంతో పంపకాలు కుదర్లేదు. మొదటి ఐదేళ్లు ఉద్యోగ సంఘాలు ఎక్కువ ప్రభావం చూపాయి. వాళ్లని కాదని ప్రభుత్వాలు కూడా ముందుకు వెళ్లలేకపోయాయి. తెలంగాణ కు చెందిన 104 మంది ఉద్యోగులు ఆంధ్రాలో పనిచేస్తున్నారు. దీనిపై పదేళ్లుగా గొడవ జరుగుతూనే ఉంది. విభజన సమయంలో అప్పటికి తెలంగాణలో ఉన్న 7మండలాలను ఆంధ్రప్రదేశ్లో కలిపారు. విభజించిన ఏపీకి పోలవరం జాతీయ హోదా ప్రాజెక్టు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ముంపు ప్రాంతంలోని ఈ మండలాలు కచ్చితంగా ఏపీలో ఉండాలి. దీనిపై తెలంగాణలో నిరసన వ్యక్తమైంది. ఆ మండలాలను తిరిగి తెలంగాణకు ఇచ్చేయాలన్న డిమాండ్ మొదలైంది. అయితే అవి ఒకప్పుడు ఆంధ్రాలో ఉన్న ప్రాంతాలే అని ఏపీ వాదిస్తోంది. ఇప్పుడు అన్ని మండలాలను కాకపోయినా కొన్ని ఊర్లను అయినా తెలంగాణలోకి తీసుకురావాలన్న వాదన ఉంది. అక్కడ ప్రజలు కూడా తెలంగాణలో ఉండేందుకే మొగ్గు చూపుతున్నారు. ఇవాల్టి చర్చల్లో రెవిన్యూ మంత్రులు కూడా పాల్గొంటుడటంతో వీటిపై చర్చ ఉంటుందన్న అంచనా ఉంది. ఇక నీటి ప్రాజెక్టుల విషయంపై ఏం చేస్తారన్న సందేహం ఉంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను తెలంగాణ వ్యతిరేకిస్తుంటే.. తెలంగాణలో ప్రతిపాదించిన పాలమూరు`రంగారెడ్డి ఎత్తిపోతల ను ఆంధ్రప్రదేశ్ వ్యతిరేస్తోంది. అయితే ఇప్పుడే వీటి జోలికి వెళ్లకూడదన్న ఆలోచన ఉన్నట్లుగా ఉంది. అందుకే ఈ సారి సమావేశం లో ఏపీ నుంచి ఇరిగేషన్ మంత్రి పాల్గొనడం లేదు. అందువల్ల దీనిపై చర్చలు ఉండవ్ అనుకుంటున్నారు. ఎప్పటినుంచో పెండిరగ్ లో ఉన్న ఏపీ భవన్ సమస్యను ఆ మధ్య పరిష్కరించుకున్నారు. ఢల్లీలోని 19.7 ఎకరాల భూమిని రెండు రాష్ట్రాలూ సామరస్యంగా పరిష్కరించుకున్నాయి.

RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## నమస్తే తెలంగాణ పత్రికను తగలబెట్టిన
# సిపిఐ నాయకులు

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు**



పేదల పక్షాన నిలబడి, నిస్వార్థంతో భూపోరాలు చేస్తున్న సిపిఐ పార్టీ, నాయకులపై అసత్య వార్తలను రాస్తూ, విషం చిమ్ముతున్న 'నమస్తే తెలంగాణ దిన పత్రిక' యాజమాన్యంపై సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్త చేసారు. గత శుక్రవారం "రూ. 1000 కి చదరపు గజం" అనే శీర్షికతో నమస్తే తెలంగాణ పత్రికలో ప్రచురించిన నిరాధార, తప్పుడు వార్తను సిపిఐ నాయకులు ఖండించారు. అందుకు నిరసనగా రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి పాపాయిగూడ భూదాన్ భూమిలో ఏర్పాటు చేసుకున్న గుడిసెవాసుల సమక్షంలో (రావినారాయణ రెడ్డి కాలనీ ఫేస్3) నమస్తే తెలంగాణ దినపత్రిక ప్రతులను తగులబెట్టారు. ఈ సందర్భగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదరెడ్డిలు మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ఇల్లు లేని నిరుపేదల కోసం ఇక్కడ ఉన్న భూదాన భూముల్లో గుడిసెలు వేసి నీతి నిజాయితీగా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని అహర్నిశలు భూపోరాటం నిర్వహిస్తున్న సిపిఐ నాయకుల పైన, పేదల గుడిసెల పైన, ఇక్కడ స్వచ్ఛందంగా పనిచేస్తున్న వాలంటీర్లపైన అసత్య కథనాలను ప్రచురితం చేస్తున్ననమస్తే తెలంగాణ పత్రిక యాజమాన్యం సిగ్గుపడాలని, నిరాధారణమైన ఆరోపణలు చేసినందుకు, గుడిసె వాసులకు పేదలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాల క్రితం కెసిఆర్ కాలనీ పేరుతో అప్పటి టిఆర్ఎస్ నాయకులు, భూస్వాములు ఇదే భూదాన్ భూమిలో తప్పుడు పాత్రలతో పేద ప్రజలను తప్పుదోవ పట్టించి మోసపూరితంగ కోట్లాది రూపాయలను వ్యాపారం చేసిన చరిత్ర మీది, మీ పత్రికది కాదా అని విమర్శించారు. కొంతమంది భూస్వాములకు కొమ్ము కాస్తూ నిలువ నీడలేని వేలాది పేద వారికి అన్యాయం చేసేలా వార్తలు రాయటం సిగ్గుచేటని, జర్నలిజం విలువలు దిగజార్చడమేనని దుయ్యబట్టారు. గత 18 నెల క్రితం గుడిసెల ఏర్పాటు చేసుకున్న నాటినుడి ఇప్పటి వరకు ఈ గుడిసెల సముదాయం వలన ఎలాంటి క్రైమ్ రికార్డు నమోదు కాలేదని, శాంతి భద్రతలకు ఎలాంటి భంగం చేకూర్చలేదనే విషయాన్ని మీ అబద్ధపు పత్రిక గుర్తు చేసుకోవాలన్నారు. పేద ప్రజల, సిపిఐ నాయకుల మనోభావాలు తినేలాగా వార్త రాసిన సిటీ బ్యూరో రిపోర్టర్ల పై పత్రిక యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మీ కార్యాలయం ముందు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, స్థానిక పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా నాయకులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, నాయకులు ఏశాల నర్సింహా, పొన్నాల యాదగిరి, నవనీత, అరుణ, నిరంజన్, పుల్లయ్య, సక్రు నాయక్, దేవమ్మ, మధు, వినోద్, యాదగిరి, నారాయణ, శ్రీదేవి, నాగరాజు, దాసరి ప్రసాద్, మహేందర్ పాల్గొన్నారు.



## బీటీ బ్యాచ్ ఎంత పని చేసిందో !

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** చేర్చుకుంటున్నప్పుడు బాగానే ఉంటుంది.. కానీ అధికారం పోయిన తర్వాత ఎవరూ ఉండరు. ఇది అన్ని పార్టీలకూ అప్లయ్ అవుతుంది. నాడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన తప్పులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది. నాడు తమ పార్టీ నుంచి వెళ్లి బీఆర్ఎస్ లో పదవులు పొంది, పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీని విమర్శించిన వారిని కూడా వదలడం లేదు. ఎవరిని బడితే వారిని.. వస్తామంటే కండువా కప్పేశామా ? లేదా ? వాళ్లకు అస్సలు ప్రజల్లో ఇమేజ్ ఉందా ? వారివల్ల భవిష్యత్ లో పార్టీకి ఉపయోగం ఉందా ? అన్నది ఆలోచించడం లేదు. తాజాగా ఆరుగురు ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ లో చేరారంటే నిజంగా కేసీఆర్ గతంలో చేసిన తప్పు లేనని చెప్పక తప్పదు. నాడు కూడా కేసీఆర్ అన్ని రకాలుగా ఊసిపోయిన వాళ్లను తీసుకొచ్చి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారు. అంతే తప్ప తెలంగాణ ఉద్యమంలో తనతో పాటు తిరిగి, కేసుల్లో ఇరుక్కున్న వారిని మాత్రం పక్కన పెట్టారు. నాడు కేసీఆర్ ఎడా పెడా కాంగ్రెస్, టీడీపీ, కమ్యునిస్టులు ఇలా ఏ పార్టీని వదలకుండా నేతలను తమలో కలిపేసుకునే ప్రయత్నంలో భాగంగా కండువాలు కప్పారు. పదేళ్లు బాగానే ఉంది. కేసీఆర్‌కు ఇదే నేతలు జై కొట్టారు. ఆయనంతటి లీడర్ లేడంటూ పొగిడేశారు. కానీ ఎప్పుడైతే అధికారం కోల్పోయిన వెంటనే తాను పిలిచి పదవులు ఇచ్చిన వాళ్లే నేడు తూచ్ అంటూ జారుకుంటున్నారు. నిజంగా కేసీఆర్‌కు తెలిసిరావాల్సిందే. ఆయనకు జరగాల్సిందేనన్నది గులాబీ పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. పార్టీ కోసం కష్టపడిన నేతలను పక్కన పెట్టారు. ఉద్యమంలో అన్నీ వదిలి జెండాను పట్టుకున్న నాయకులను వదిలేశారు. గొంతెత్తి అరిచిన లీడర్లను కూడా తోసి పారేశారు. కనీసం నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి కూడా పదేళ్లు కేసీఆర్ కు మనసు రాలేదు. కానీ గతంలో ఎప్పుడో గెలిచిన వారిని, కాంగ్రెస్ లో పదవులు పొందిన వారిని తెచ్చుకుని నెత్తిన పెట్టుకున్నారు. ఏదో ఘన కార్యం సాధించినట్లు బిల్డప్ ఇచ్చారు. కాంగ్రెస్‌ను ఖాళీ చేశానని జబ్బలు చరుచుకున్నారు. వాళ్లకు కావాల్సింది అధికారం. అంతే తప్ప పార్టీ మీద ప్రేమ కాదన్నది ఇప్పటికైనా కేసీఆర్ కు అర్థమయి ఉండాలి. రెడీ అవుతున్న సర్కార్ కాంగ్రెస్ లో చేర్చుకోవడంపై., అయితే ఇదే నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఈ నిలకడలేని, నమ్మకం లేని నేతలను తెచ్చి పెట్టుకుని కేసీఆర్ చేసిన తప్పులనే కాంగ్రెస్ నేతలు చేస్తున్నారా ? అని పార్టీ క్యాడర్ నుంచి వినిపిస్తున్న ప్రశ్నలు. వచ్చేవాళ్లంతా తమది కాంగ్రెస్ రక్తమేనని చెబుతున్నప్పటికీ ఈ ఐదేళ్లు ఆ బ్లడ్ వారిలో ఉంటుంది. అధికారం కోల్పోతే తర్వాత బ్లడ్ లేదు. ఫ్లడ్ వచ్చినట్లు వెళ్లిపోతారన్నది గమనించుకోవాలని కార్యకర్తలు మండిపడుతున్నారు. అయితే శాసనమండలిలో బలం తక్కువగా ఉండటంతో ఏకంగా ఒకేసారి ఆరుగురిని చేర్చుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ పైకి చెబుతున్నప్పటికీ వీరు ఎప్పటికీ పార్టీకి శాశ్వతం కాదు. అయితే ఆ నిజం తెలిసేలోగా ఐదేళ్లు ముగిసిపోతాయి. మళ్లీ ఇలాంటి నేతలను అధికారంలో బీఆర్ఎస్ వస్తే చేర్చుకోదన్న గ్యారంటీ కూడా ఏమీ లేదు.

## ఆగస్టు 11న నీట్ పీజీ
# ఆన్ లైన్ టెస్ట్




**న్యూడిల్లీ ప్రభాత సూర్యుడు** దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్షను ఔ:ఇ వాయిదే వేసిన సంగతి తెలిసిందే. జూన్ 23న ఈ పరీక్ష జరగవల్సి ఉండగా.. పరీక్షకు కొన్ని గంటల ముందు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ క్యాన్సిల్ చేసింది. నీట్ యూజీ 2024, యూజీసీ నెట్ 2024 పరీక్షల పేపర్ లీకేజీల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో కేంద్ర ప్రభుత్వం తెల్పింది. అయితే తాజాగా నీట్ పీజీ పరీక్ష కొత్త తేదీలను ప్రకటించింది. 202425 విద్యా సంవత్సరానికి పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆగస్టు 11న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆగస్టు 11న పరీక్ష నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్ణయించింది. మొత్తం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్ష జరుగుతుంది. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్ష నిర్వహించబోతున్నట్లు స్పష్టం చేసింది. నీట్ పీజీ పరీక్షను వాయిదా వేసిన రెండు వారాల తర్వాత కొత్త తేదీలను వెల్లడిరచింది. ఈ మేరకు రివైజ్డ్ షెడ్యూల్‌ను ప్రకటించారు. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటి వరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్ `యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర ఆరోపణలు సంచలనంగా మారిన నేపథ్యంలో.. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. ఈసారి నీట్ పీజీ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించబోతున్నారు. నీట్ `పీజీ పరీక్షకి కేవలం 2 గంటల ముందు మాత్రమే ప్రశ్నపత్రాన్ని తయారు చేయాలని కేంద్రం నిర్ణయించింది. అంటే సరిగ్గా పరీక్ష రోజున.. పరీక్ష ప్రారంభానికి రెండు గంటల ముందు మాత్రమే సంబంధిత పరీక్ష కేంద్రాలకు క్వశ్చాన్ పేపర్లు పంపించాలని కేంద్రం నిర్ణయించింది.

# 100 కోట్ల భోలే బాబా

**న్యూడిల్లీ ప్రభాత సూర్యుడు** యూపీలోని హాత్రస్ జిల్లాలో జూలై 2న భోలే బాబా నిర్వహించిన సత్సంగ్ లో జరిగిన తొక్కిసలాటలో 121 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విధితమే. ఇంకా అనేక మంది తీవ్రగాయాలపాలై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలు ఇప్పటికీ గుండెలవిసేలా రోధిస్తున్నాయి. తల్లిదండ్రుల్ని పోగొట్టుకున్న పిల్లలు, పిల్లల్ని పోగొట్టుకున్న తల్లిదండ్రులు.. అనాధలుగా మిగిలారు. తాజాగాబాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పరామర్శించారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరుగుతున్నదని సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. అయితే..ఘోర దుర్ఘటనకు కారణమైన భోలే బాలా అలియాస్ సూరజ్ పాల్ సింగ్ అలియాస్ నారాయణ్ సాకార్ ఎక్కడున్నాడో ఇంతవరకూ పోలీసులకు తెలియలేదు. భోలే బాబా ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. మరోవైపు ఘటనకు బాధ్యుల్ని చేస్తూ..ఆరుగురినిఅరెస్ట్ చేశారు. తాజాగా భోలే బాబా ఆస్తులకు సంబంధించిన ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆయన ఆస్తులు, విలాసాలపై ఒక నేషనల్ మీడియావెల్లడిరచిన విషయాలు చూస్తే.. ఎవ్వరికైనా దిమ్మతిరగాల్సిందే. ఆశ్రమంలోని విశ్వసనీయ వర్గాల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం..భోలే బాబాకు దేశంలో 2 ఆశ్రమాలున్నట్లు గుర్తించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆస్తుల విలువ రూ.100 కోట్ల పైమాటే. సెక్యూరిటీ విషయానికొస్తే.. ప్రజల్లోకి వచ్చేటపుడు 16 మంది వ్యక్తిగత సిబ్బంది ఉంటారు. ఆయన కారుకు ముందు 350 సీసీ బైక్ లపై వెళ్తూ.. రూట్ క్లియర్ చేస్తారు. ఆయన వెనుక 5 నుంచి 30 కార్లతో కాన్వాయ్ ఉంటుంది.మెయిన్ పురిలో ఉన్న ఒక ఆశ్రమంలోనే భోలే బాబా నివాసం. ఆ ఆశ్రమాన్ని హరినగర్ గా పిలుస్తారు. సుమారుగా 13 ఎకరాల్లో నిర్మించారు. భోలే బాబా, అతనిభార్య కోసం 6 విలాసవంతమైన గదులుంటాయట. ఆశ్రమం ఎంట్రన్స్ లో దానికి వారాళాలిచ్చిన 200 మంది భక్తుల పేర్లు కనిపిస్తాయని.. రూ.10 వేల నుంచి రూ.2.5 లక్షల వరకూ విరాళమిచ్చిన దాతలపేర్లను రాయించారని సమాచారం. ఇదిలా ఉంటే.. ఇటావాలో మరొక ఆశ్రమ నిర్మాణం కూడా చేపట్టారు. ఇంకా తవ్వితే భోలే బాబాకు ఎన్ని ఆస్తులున్నాయో, ఎంతమంది బినామీలుగా ఉన్నారో, ఆయన ఎవరికి బినామీగా ఉన్నారో కూడా తెలిసే అవకాశాలు లేకపోలేదు.



# సంపాదకీయం

## భారత్‌లో పేదరికం తగ్గినట్టేనా !

దేశ వ్యాప్తంగా పేదరికం భారీగా తగ్గుముఖం పట్టింది. 20112012లో, దేశం మొత్తం జనాభాలో 21 శాతం మంది పేదరికంలో ఉన్నారు. కానీ ఇప్పుడు పేదరికం 8.5%కి పడిపోయిందని అధ్యయన నివేదిక వివరించింది. ఈ గణాంకాలు భారత మానవ వనరుల అభివృద్ధి సర్వేలో వెల్లడయ్యాయి. ద్రవ్యోల్బణం సహా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని 'టెండుల్కర్ కమిటీ సూత్రాల' ఆధారంగా దారిద్ర్యరేఖను నిర్ణయించినట్లు నివేదిక వివరించింది. ఈ నివేదిక పేదరికంపై భారత ప్రభుత్వ విధానాన్ని రూపొందించడంలో, అమలు చేయడంలో గణనీయమైన కృషి చేస్తుంది. 2017లో ప్రపంచ సంస్థ అంతర్జాతీయ దారిద్ర్య రేఖను కొనుగోలు శక్తి ప్రమాణాల ఆధారంగా వి2.15కి పరిమితం చేసింది.థింక్ ట్యాంక్ ఎన్సీఏఈఆర్ హెడ్, ఫైనాన్స్ నిపుణుడు సోనాల్డే దేశాయ్ నేతృత్వంలోని బృందం ఈ అధ్యయనం కోసం నివేదికను సిద్ధం చేసింది. భారతదేశంలోని చాలా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందని నివేదిక పేర్కొంది. 20042005లో 38.6% ఉన్న పేదరికం 201112 నాటికి 21.2 శాతానికి తగ్గింది. కోవిడ్ మహమ్మారి సవాలు విసిరినప్పటికీ 20222024లో ఇది 8.5 శాతానికి తగ్గుతుంది. ఆర్థిక వృద్ధి, పేదరికం తగ్గింపు వేగవంతమైన సామాజిక రక్షణ కార్యక్రమాలు అవసరమయ్యే వాతావరణాన్ని సృష్టిస్తాయి.ఆర్థిక వృద్ధి యుగంలో అవకాశాలు పెరిగే కొద్దీ దీర్ఘకాలిక పేదరికం తగ్గవచ్చు. పేదరికంలో మగ్గుతున్న ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి ఇది యంత్రాంగాన్ని అమలు చేస్తోంది. ఫలితంగా పేదరికం గణనీయంగా తగ్గింది. ఈ మేరకు నివేదికలో పేర్కొంది.201112లో గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం రేటు శాతం 24.8గా ఉండేది. ఇప్పుడు అది 8.6కి పడిపోయింది. పట్టణ ప్రాంతాల్లో పేదరికం రేటు శాతం 13.4గా ఉంది. ఇప్పుడు 8.4కి పడిపోయిందిఎస్‌బీఐ ఇటీవల నిర్వహించిన సర్వేతో పోలిస్తే ఈ సర్వే గణాంకాల్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. గృహ వినియోగ వ్యయ సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం శాతం 7.2 శాతం, పట్టణ ప్రాంతాల్లో ఇది ఒక శాతం. 4.6 శాతంగా ఉందని ఎస్‌బీఐ సర్వే పేర్కొంది.గత మార్చిలో ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రంగరాజన్, ఆర్థికవేత్త ఎస్ మహేంద్ర దేవ్ 2022 23లో భారతదేశ పేదరికం రేటు. 10.8కి పడిపోయిందని తెలిపారు. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతదేశం పేదరికం స్థాయి 5లోపే ఉందని తెలిపారు.ప్రభుత్వం ఆహార ధాన్యం పంపిణీకి పెద్దపీట వేస్తోంది. దీంతో పాటు రేషన్ పంపిణీ వ్యవస్థ కూడా మెరుగుపడిరది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల కింద ప్రజలు అనేక ప్రయోజనాలు పొందుతున్నందున పేదరికం గణనీయంగా మెరుగుపడిరది.ఇప్పుడు దేశ పేదరిక నిర్మూలన మరో స్థాయికి చేరుకోవాల్సిన అవసరం ఉందని నివేదిక సూచిస్తోంది. సామాజిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వ విధానాలు ముందుకు సాగాలి. వ్యాధులు, వివాహాలు, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ఇవే ప్రజలను పేదరికం వైపు నెడుతున్నాయి.మరో వైపు ళ్లుగా సేవాభావంతో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఈ ఎన్నికల్లో దేశ ప్రజలు చూపిన విశ్వాసం పట్ల గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశానికి సేవ చేసేవారినే ప్రజలు ఆశీర్వదించారని పునరుద్ఘాటించారు. ఎన్డీఏ పాలనను దేశ ప్రజలు మరోసారి సమర్థించారని పేర్కొన్నారు. రాజ్యాంగం ఆర్టికల్స్ అనుసరించేందుకే పరిమితం కాదని.. రాజ్యాంగం లైట్ హౌస్‌లా మార్గనిర్దేశం చేస్తుందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ భావనను విద్యా సంస్థల్లో విద్యార్థులకు చేరవేస్తున్నామని తెలిపారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోందన్న ప్రధాని.. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్త ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.పంచ వ్యాప్తంగా చూస్తే.. 2016 ఆరంభంలో 72.5 కోట్ల మంది నిరుపేదలుగా ఉన్నారు. ప్రస్తుతం 64.34 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువున జీవిస్తున్నారు. ఇది మొత్తం ప్రపంచ జనాభాలో 8 శాతం.దారిద్ర్య నిర్మూలన లక్ష్యాన్ని నిర్దేశించిన 2016 జనవరి 1వ తేదీ నుంచి 2018 జూలై మధ్య.. ప్రపంచంలో 8.3 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారు. కానీ.. 2030 నాటికి దారిద్ర్యాన్ని పూర్తిగా నిర్మూలించాలంటే ఇప్పటికే 12 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడి ఉండాల్సింది.2016 ఆరంభంలో ఉన్న 72.5 కోట్ల మంది పేదలను ''దారిద్ర్యం నుంచి విముక్తి కల్పించడానికి సెకనుకు 1.5 మందిని చొప్పున పేదరికం నుంచి బయటపడేయాల్సి ఉంది. కానీ.. 1.1 మందిని మాత్రమే పేదరికం నుంచి బయటకు రప్పించగలుగుతున్నాం. ఈ వేగం మరింత నెమ్మదిస్తున్నట్లు అవగతమవుతోంది. 2020 నాటికి సెకనుకు 0.9 మందికి, 2022 నాటికి 0.5 మందికి తగ్గిపోతుందని తీరుతెన్నులు చెప్తున్నాయి'' అని బ్రూకింగ్స్ వివరించింది.ఇదే తీరు కొనసాగితే.. 2030 నాటికి లక్ష్యం చేరుకోవటం సాధ్యం కాదని.. అప్పటికి ఇంకా 47.17 కోట్ల మంది (అప్పటి జనాభాలో 6 శాతం) పేదరికంలోనే ఉంటారని పేదరిక గడియారం చెప్తోంది.

## గ్రేటర్‌లో గులాబీకి గుబులు



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ పరిస్థితి గందరగోళంగా మారింది. తెలంగాణ భవన్ లో ఆ పార్టీ నిర్వహించిన కీలక సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజర్ అయ్యారు. గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెపై అవిశ్వాసం పెట్టాలన్న యోచనలో బీఆర్ఎస్ ఉంది. అందుకే కార్పొరేటర్లు ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరికీ సమాచారం పంపారు. అయితే ఐదుగురు ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద హాజరు కాలేదు. కాలేరు వెంకటేష్, పద్మారావు, ప్రకాష్ గౌడ్ మాత్రమే హాజరయ్యారు. మామూలుగా అయితే ఈ సమాశం కేటీఆర్ ఆధ్వర్యంలో జరుగుతోందని పిలిచారు. కానీ కేటీఆర్ ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. సమావేశానికి హాజరు కాలేదు. తలసాని నేతృత్వంలో నిర్వహించారు. పదిమంది కార్పొరేటర్లు కూడా హాజరు కాలేదు. మెజార్టీ గ్రేటర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లోకి వెళ్లారని ..వారి అనుచరులైన కార్పొరేటర్లు కూడా అదే దారిలో ఉన్నారని అంటున్నారు. ఒక వేళ అవిశ్వాసం పెట్టినా మజ్లిస్ సహకరిస్తే తప్ప ముందుకు సాగలేరు. మజ్లిస్ ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. గ్రేటర్ పరిధిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయాలు సాధించింది. కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అయితే రాష్ట్రంలో అధికారం పోవడంతో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు అభివృద్ధి కోంస.. పార్టీ మారాలన్న ఆలోచనలో ఉన్నారు. వారితో కాంగ్రెస్ సంప్రదింపులు జరిపిందని చెబుతున్నారు. కీలక సమయంలో ...సమావేశాలకు డుమ్మా కొట్టడంతో పార్టీ మార్పు ప్రచారాలకూ మరింత ఊపు వస్తున్నట్లవుతోంది.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215